
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
10 ఏప్రిల్ 2026
పేజీలు : 12
Follow :







**ముసిపల్ ఎన్నికల్లో ..**

# రూ.లక్షలు పంచేశారు..

- కౌన్సిలర్‌గా పోటీచేసినోళ్లు ఆస్తులమ్ముకోవాల్సిన పరిస్థితి..
- ఎన్నికల సంఘం పరిమితి మాత్రం రూ.1లక్షల లోపే..
- సెల్ఫ్ డిక్లరేషన్ పై అభ్యర్థులు జాగ్రత్తగా ఉండిడ కపోతే అంతే..
- ఎన్నికల ఖర్చు వివరాలు 60 రోజుల్లో సమర్పించాలి..
- ఇక 3 రోజుల గడువుదాటితే అభ్యర్థులపై వేటు తప్పదు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (జనం సాక్షి)
జమీన్ ఆస్మాన్ ఫరక్.. అంటే భూమికి ఆకాశానికి ఉన్నంత తేడా అనేది నానుడి. గత కొన్నేళ్లలో లోక్ సభ, అసెంబ్లీ, మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయం ఊహించలేనంతగా పెరిగిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల పరిస్థితి కూడా అలాగే తయారవుతోంది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయటం అభ్యర్థులకు తలకు మించిన భారంగా మారుతోంది.కాలానుగుణంగా ఎన్నికలు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రధాన లక్షణం. తమకు మంచి చేస్తుందని నమ్మిన పార్టీకి ఎలెక్షన్లలో ప్రజలు ఓటు వేసి పట్టం కడతారు. పోనుపోను దేశంలో ఎన్నికల వ్యయం కట్టుతప్పుతోంది. చాపకింద నీరులా ప్రవహిస్తు, ప్రలోభాలు ఎన్నికల వ్యయాన్ని ఇంతలంతలు చేస్తున్నాయి. ఓడినా సరే.. లెక్కలు చెప్పాల్సిందే ! జిల్లాలో గద్వాల్, అయిజ, అలంపూర్, వడ్డేపల్లి మున్సిపోల్ ఎన్నికలు పోటాపోటీగా, ఉత్కంఠభరితంగా కొనసాగాయి. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేశారు. అయితే పోటీలో ఉన్న కౌన్సిలర్ అభ్యర్థులు ఓడినా, గెలిచినా ఫలితాలు విడుదలైన 60 రోజుల్లో మున్సిపల్ కమిషనర్ కు ఎన్నికల ఖర్చుల లెక్కలు చెప్పాల్సి ఉంటుంది. స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల వ్యయ పరిమితి చిత్రాలు..జిల్లా మునిపోల్స్ పరిధిలో 298 మంది పోటీ పడగా,74 మంది వారి ఖర్చు వివరాలు సమర్పించలేదు.మున్సిపల్ ఎన్నికల వేళ ప్రచారంలో హోరెత్తించిన నేతలకు ఇప్పుడు 'ఖర్చు' కష్టాలు మొదలయ్యాయి. మిగతా8లో

# గ్రామాల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం




నారాయణపేట ఏప్రిల్ 9(జనం సాక్షి):గ్రామాల అభివృద్దే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నారు. గురువారం నారాయణపేట మండలం సింగారం గ్రామంలో హైమాస్ట్ లైట్,సీసీ రోడ్డు ను ఎంపీ ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ది చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ప్రధాని నరేంద్రమోడీ గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ప్రధానంగా రోడ్లు,మరుగుదొడ్లు, వీధి దీపాలు, ఇళ్లు,మంచి నీటి వసతి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.

అందులో భాగంగానే ప్రతి గ్రామానికి పంచాయితీలకు నేరుగా నిధులు విడుదల చేస్తున్నారని అన్నా రు. గ్రామీణ ప్రజలు కేంద్ర ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. బిజెపి రాష్ట్ర నాయకులు కే రతంగ్ పాండురెడ్డి,పగుడాకుల శ్రీనివాసులు, సర్పంచ్ కే.నాగిరెడ్డి, నాయకులు కే. బాల్ రెడ్డి,గణప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 9 జనంసాక్షి
జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించి, అక్కడ భవనంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇటీవల గ్రంథాలయ భవనంలో చేపట్టిన మొదటి అంతస్తు నిర్మాణ పనులు, మరమ్మతు పనులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ ఏర్పాట్లపై చర్చించారు. త్వరలోనే నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్, గ్రంథాలయానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థులకు అన్ని వసతులు సమకూర్చాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను సరైన రీతిలో వినియోగించుకునేలా సంబంధిత అధికారులను సూచించారు.

**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సిటీ స్కాన్ కేంద్రం సందర్శన**

వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు మిగతా6లో

# చిరు వ్యాపారస్తులకు ఇబ్బంది పెట్టొద్దు

**- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 09 (జనం సాక్షి)
సంగారెడ్డి పట్టణంలోని రోడ్డు పక్కన ఉన్న తోపుడు బండ్లు, పాన్ డబ్బాలు, పూల షాపులు, ఫాస్ట్‌ఫుడ్, కూరగాయల వివిధ రకాల చిరు వ్యాపారుల జీవన ఉపాధి పై ఇబ్బంది పెట్టొద్దు అని టిపిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం అన్నారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు పోలీస్, అధికారు సూచించారు. ఏదైనా సమస్య ఉంటే ఆ దృష్టికి తీసుకురావాలని అన్నారు. నిరుపేదలు చిరు వ్యాపారాలు నిత్యం జీవన ఉపాధిని కొనసాగించుకుంటారు వారి జోలికి వెళ్ళొద్దని జగ్గారెడ్డి అన్నారు. తర్వాతే తొలగించాలని సూచించారు.

# భర్త మీద కోపంతో భార్యపై దాడి..

## అంగన్వాడీ టీచర్‌ను చెట్టుకు కట్టేసి చితకబాదిన గ్రామస్తులు

## ఐదుగురిపై కేసు నమోదు...

## ఆలస్యంగా వెలులోకి వచ్చిన ఘటన....



నారాయణఖేడ్ ఏప్రిల్ 09 (జనం సాక్షి)
మనుషుల్లో మానవత్వం రోజు రోజుకు చచ్చిపోతోంది. నారాయణఖేడ్ నియోజ కవర్గం కాంగ్టి మండలం రాసోల్. గ్రామ ంలో జరిగింది. ఏ తప్పు చేయని మహిళపై గ్రామ స్థులంతా విచక్షణా రహితంగా దాడి చేశారు. ఆమె భర్త చేసిన తప్పుకు.. మహిళను తీవ్రంగా హింసించారు. ఆ మహిళ భర్త ఫైనాన్స్ డబ్బులు ఇవ్వలేదని ఆమెను చిత్ర హింసలకు గురి చేశారు. చివరికి తీవ్రంగా గాయపడిన ఆ మహిళ వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం దామరగిద్ద గ్రామానికి చెందిన వసంత కుమారి, రాసోల్ గ్రామంలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తోంది. అయితే వసంత కుమారి, భర్త ప్రభాకర్ హెచ్‌బీఎం ఫైనాన్స్ పేరుతో గ్రామస్తుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేశాడు. రాసోల్ గ్రామానికి చెందిన చాకలి బాలమణి, మిగతా7లో

## ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద పాడి పశువుల పథకాల నమోదు 16 కొరకు పొడగింపు

**– ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుషిత**

గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 9 (జనం సాక్షి)
యస్సి యాక్షన్ ప్లాన్ క్రింద పాడి పశువుల పథకాల నమోదు గడువును ఈ నెల16వ తేదీ వరకు పొడిగించినట్లు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 పథకాలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో అర్హత కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువత కోసం అమలు చేస్తున్న ఎస్సీ యాక్షన్ ప్లాన్ పాడి పశువుల యూనిట్ల కోసం అర్హులైన అభ్యర్థులు ఈ నెల 16వ తేదీ లోపు ఎస్సీ కార్పొరేషన్ అధికారిక పోర్టల్ ఓ బి ఎం ఎం ఎస్ ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆన్లైన్ దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని పత్రాల జిరాక్స్ కాపీలను సంబంధిత మండల కేంద్రంలో రెండు సెట్లుగా సమర్పించాల్సిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని తక్షణమే నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

## సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ గజ్జి శాంతమ్మ



కృష్ణ, ఏప్రిల్ 9 (జనం సాక్షి): మండలం గుడేబల్లూర్ గ్రామంలో గురువారం బీసీ కాలనీ 5వ వార్డులో సిసి రోడ్ , డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచ్ గజ్జి శాంతమ్మ, ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభి వృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఉప సర్పంచ్ ఆర్ తాయప్ప, వార్డ్ మెంబర్ రాధిక తిమ్మరాజు, వార్డులో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శి రఘు స్వామి తదితరులు పాల్గొ న్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ ఈఓను సస్పెండ్ చేయాలి



కృష్ణ ఏప్రిల్ 9 (జనం సాక్షి): మండలం గుడేబల్లూర్ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం ఈ ఓ శ్యాంసుందర్ ఆచారిని వెంటనే సస్పెండ్ చేయాలని గ్రామ యువకులు, చెరువు కట్ట రాము, డిమాండ్ చేశారు.ఇటీవల జరిగిన స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఈ ఓ శ్యాంసుందర్ చారి భక్తులకు కనీస సౌకర్యాలు, కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కోనేరు కట్టకు బల్బులు వేయలేదని, బాత్రూమ్ లు ఏర్పాటు చేయక పోవడంతో, ప్రధానంగా మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు.ఆలయానికి ఎంతో ఆదాయం ఉన్నా కనీస సౌకర్యాలు కల్పించలేదని తెలిపారు.అంతేకాకుండా ఆదాయ వ్యయాలు వివరాలు తెలుపడం లేదని అన్నారు.ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని ఈ ఓ ను వెంటనే సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# రక్తదానంతో ప్రాణదానం

**యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ డి.కుమార్**



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 9 (జనంసాక్షి): అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపాడేందుకు యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని జిల్లా యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ దామగట్ల కుమార్ పిలుపునిచ్చారు. గురువారం నాడు ఓ రోగికి అత్యవసరంగా (ఓ)పాజిటివ్ రక్తం అవసరమైన సమయంలో తక్షణమే స్పందించి రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని బ్లడ్ స్టోరేజ్ కేంద్రాల్లో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని, గర్భిణీలు, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు అత్యవసర సమయాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఇప్పటివరకు 23 సార్లు రక్తదానం చేసినట్లు పేర్కొంటూ, ఎవరూ భయపడవద్దని సూచించారు. రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. యువజన సంఘాలు, యువకులు ఈ మహత్తర కార్యక్రమంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భాగస్వాములు కావాలి. రక్తదానం అనేది కేవలం రక్తం ఇవ్వడం మాత్రమే కాదు, ఒక ప్రాణాన్ని కాపాడటం అని ఆయన స్పష్టం చేశారు. స్వచ్ఛంద రక్తదానం ద్వారా బ్లడ్ బ్యాంకులలో నిల్వలను పెంచి, ప్రాణాపాయంలో ఉన్నవారిని రక్షించగలమని ఆయన తెలిపారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**– మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్**

అయిజ (జనం సాక్షి )ఏప్రిల్ 9
అయిజ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, మున్సిపల్ కమిషనర్ సైదులు, పట్టణంలోని 13వ వార్డులో వార్డు సభను ప్రారంభించి, ప్రజలతో ముఖాముఖి చర్చించారు. వార్డు సభలో భాగంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధిలో వార్డు సభల ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారానికి ఆస్కారం ఉందని. ముఖ్యంగా వార్డుల్లో నెలకొన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక పింఛన్లు అందేలా చూడటం. వీధి దీపాల నిర్వహణ మరియు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలగకుండా చర్యలు. డ్రైనేజీ, తాగునీరు, ఇతర పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి. ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ సైదులు మాట్లాడుతూ, వార్డు సభల ద్వారా సేకరించిన వినతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, గడువులోగా పరిష్కరించేలా యంత్రాంగం పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. పారదర్శకతతో కూడిన పాలనను ప్రజలకు అందించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. వార్డు ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని చైర్మన్ మరియు కమిషనర్ గారు అధికారులను కోరారు. ఐజ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు ఎం. కృష్ణ 14వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఏఈ, అగ్రికల్చర్ ఆఫీసర్ యువరాజ్, వార్డు స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, గాండ్ల విజయ్ , చరణ్ , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించింది

**– వ్యవసాయ అధికారి వీరప్ప**



అయిజ ఏప్రిల్ 9 (జనం సాక్షి) ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తాలులేని నాణ్యమైన గింజలు తీసుకురావాలని గద్వాల జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప రైతులకు సూచించారు. గురువారం అయిజ మార్కెట్ యార్డులోని రైతు వేదికలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని, ఇందులో భాగంగా అన్ని పంటలకు మద్దతు ధర కల్పించిందని చెప్పారు. ప్రస్తుతం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. వేసవిలో రైతులు సాగునీరు వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రైతులు వరి పైరుకు ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్ల తోటలు, పామాయిల్ సాగు చేయాలని సూచించారు. అలాగే వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులు అవలంబించాలన్నారు ప్రధానంగా యూరియా, డిఏపికి బదులుగా నానో యూరియా, నానో డిఏపి వాడాలన్నారు. నానో ఎరువుల వాడకం వల్ల అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని చెప్పారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించి వ్యవసాయంలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమావేశంలో ఏడిఏ సక్రియా నాయక్, ఏవో జనార్ధన్, ఏఈఓ లు యువరాజు, జయన్న మౌనిక, రైతులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



అయిజ జనం సాక్షి ఏప్రిల్ 9
నడిగడ్డ లో మొక్కజొన్న పండించిన రైతులు నష్టపోవద్దనే ఉద్దేశంతో తమ నాయకుడు సంపత్ కుమార్ మంత్రిని ఒప్పించి అల్లంపూర్ నియోజకవర్గంలోనే రెండు కొనుగోలు సెంటర్ ను ఏర్పాటు చేశారని అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్‌లు అన్నారు.
గురువారం నాడు అయిజ పట్టణంలోని మార్కెట్ కమిటీ సబ్ యార్డ్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం మధ్య దళారీల చేతుల్లో రైతాంగం విలువలాడు తున్నారని ఒక్క క్వింటాల్కు 700 రూపా యలు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే కనీసం మద్దతు ధర అయినా 2400/-క్వింటాల్ ధర కొనుగోలు చేసేం దుకు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.
ప్రభుత్వపరంగా ఏమైనా చేయగలిగితే అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, రైతులు నష్టపోద్దనే ఉద్దేశంతోనే వెంటనే ప్రభుత్వాన్ని ఒప్పించి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, గత 20 రోజులుగా నేనే ప్రయత్నం చేసి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు అయ్యేటట్లు చేశామని అలంపూర్ ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరంగా ఉందని వారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు, కౌన్సిలర్స్ మైనర్ బాబు, సులోచనమ్మ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లగూడెం ఉత్సవాలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఆహ్వానం

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 09 (జనం సాక్షి) : సంగారెడ్డి జిల్లాలోని గొల్లగూడెంలో ఈనెల 10వ తేదీ నుంచి ఘనంగా ప్రారంభం కానున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం , ఎల్లమ్మ బోనాల ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని గొల్లగూడెం కుర్మ సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి మర్యాదపూర్వకంగా ఆహ్వాన పత్రిక అందజేశారు.
ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఉత్సవాల విశేషాలను ఎమ్మెల్యే కి వివరించగా, స్పందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు.
గ్రామ దేవతల ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమాల్లో



పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు లాడే బాలు 9వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, లాడే మల్లేశం (కౌన్సిలర్), పెదగొల్ల మల్లేశం, శంకర్, లాడే శేఖర్, లాడే రమేష్, లాడే శ్రీశైలం, లాడే కుమార్, కర్కం మల్లేశం, లాడే వెంకట్, ఇరిగిపల్లి సాయి పాల్గొన్నారు.

# మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం

**టీజీఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి**

**కుట్టు మిషన్ ల పంపిణీ,**

**బ్యూటీషియన్ కోర్సుల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగు పడుతుంది**

**కలెక్టర్ ప్రావీణ్య**




సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 09 (జనం సాక్షి) సంగారెడ్డి జిల్లాలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యం లో బేటీ బచావో - బేటీ పడావో (బి బి బి పి) పథకం కింద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదా రులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిం చడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా బాలసదనంలో టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ప్రారం భించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి టీజీఐసీసీ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బేటి బచావో -- బేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ మరియు బ్యూటీషియన్ శిక్షణల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగుపడు తుందని తెలిపారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ, డిసిపిఒ రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు రమేష్, అశ్విన్, నాయకులు శాంతి కుమార్ పాల్గొన్నారు.

# రేపు మహాత్మా జ్యోతిబా పూలే జయంతోత్సవం

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి, ఏప్రిల్ 09 (జనం సాక్షి)
మహాత్మ జ్యోతిబా పూలే 200 వ జయంతి సందర్భంగా ఈనెల 11న (శనివారం) ఉదయం 9.00 గంటలకు ఆర్ ఀ బి కార్యాలయం ప్రక్కన గల జ్యోతిబా పూలే విగ్రహానికి పుష్పమాలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం, వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని నటరాజ్ థియేటర్ పక్కన, కల్వకుంట రోడ్ లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, బడుగు బలహీన వర్గాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# ట్రాన్స్‌జెండర్ల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక దృష్టి

**- అడిషనల్ కలెక్టర్ పాండు**



సంగారెడ్డి, టౌన్ ఏప్రిల్ 9 జనం సాక్షి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్‌జెండర్ల కోసం నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని అడిషనల్ కలెక్టర్ పాండు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి వర్గానికి సమానంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ సమాజం ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అవసరమైన పరీక్షలు, చికిత్సలు అందించేందుకు ఇలాంటి ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డాక్టర్ శశాంక్, వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత గల బాలికలు పాలిటెక్నికల్ డిప్లమా కోర్సుకు దరఖాస్తు చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 9 (జనం సాక్షి)
దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థలో 2026-27కు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు అర్హత గల బాలికల నుండి దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నందు 3 సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు 2026-27 విద్యా సంవత్సరానికి తల్లిదండ్రుల కోల్పోయిన అనాథ బాలికలు, నిరాశ్రయులు, చైల్డ్ హోమ్స్,మహిళా సంస్థలలో ఉన్న బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాధితులు, దివ్యాంగ బాలికలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సంస్థలో సివిల్, ఎలక్ట్రికల్ , ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ ,కమ్యూనికేషన్, సెమీకండక్టర్ టెక్నాలజీ,ల్యాండ్‌స్కేప్ డిజైన్ వంటి డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 360 సీట్లు ఉన్నాయని చెప్పారు. ఈ మొత్తం సీట్లలో 70% సీట్లు అనాథ, నిరాశ్రయ బాలికలకు కేటాయించబడినట్లు, అలాగే 3% సీట్లు దివ్యాంగులకు కేటాయించినట్లు తెలిపారు. అర్హతగా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత ఉండాలని,పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు. కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు, తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం, సంబంధిత సంస్థ నుండి బోనఫైడ్ సర్టిఫికేట్, టీసీ,అధ్యయన ధృవీకరణ పత్రం,పదవ తరగతి మార్కుల మెమో సమర్పించాల న్నారు. అభ్యర్థులు అవసరమైన ధృవీకరణ పత్రాలతో పాటు పూర్తి చేసిన దరఖా స్తులను మే 25, 2026లోగా హైదరాబాద్‌లోని డైరెక్టర్, మహిళాభివృద్ధిశిశు సంక్షేమ శాఖ 8-3-222, మధురానగర్, సారథి స్టూడియో సమీపంలో, యూసఫ్ గూడ, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500038 కార్యాలయానికి పంపించాలని సూచి చారు. మరిన్ని వివరాలకు గద్వాల పాత కలెక్టరేట్‌లోని బాలరక్షా భవన్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# నర్సరీలలో మొక్కలను జాగ్రత్తగా పెంచాలి

**- అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్**



ఖిల్లా ఘనపురం, 9,ఏప్రిల్, (జనం సాక్షి): ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని మిల్క్ మియాన్ పల్లి, దేవ బండ తండా తిరుమలయ పల్లిలో వైకుంఠధామాలను ఆయా గ్రామాలలో నర్సరీలను జిల్లా అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ గురువారం పరిశీలించారు. మొదటగా దేవ బండ తండాలో నర్సరీ మొక్కలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేస్తూ మొక్కల పట్ల అజాగ్రత్తగా ఉండకూడదని సమయానికి మొక్కలకు నీరు అందించాలని మొక్కల పట్ల జాగ్రత్తగా వ్యవహరించి బాధ్యతగా నర్సరీలో ఉన్న మొక్కలను కాపాడాలని సిబ్బందికి తెలియజేశారు. అనంతరం మిల్క్ మియాన్ పల్లిలో ఉపాధి హామీ కూలీలతో వారి పనుల చేస్తున్న విధానాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వస్త్రం తండా సర్పంచ్ విజయ రవి నాయక్ ఎంపీడీవో సునీత తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్లో “మా ఊరికి కేసీఆర్ వచ్చిండు”



తూప్రాన్ ఏప్రిల్ 9 ( జనం సాక్షి): అయ్యా కేసీఆర్ గారు మూడుసార్లు ముఖ్యమంత్రిగా గెలిపించాం, మా ఊరికి వచ్చి మా సమస్యలు పరిష్కరించాలంటూ 'మా ఊరికి కేసీఆర్ వచ్చిండు' అనే నినాదంతో యువకుడు కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో"" మా ఊరికి కేసీఆర్ వచ్చిండు" అని నినాదంతో వినూత్న కార్యక్రమం చేపట్టారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో గల వెంకటాపూర్ గ్రామంలో ఒక వ్యక్తికి తయారు చేసిన కేసీఆర్ బొమ్మను కట్టి మా ఊరికి కెసిఆర్ వచ్చిండు సమస్యలు చెప్పండి అంటూ అని దప్పు చప్పుడు చేయించి సమస్యలు విన్నవించి వినతి పత్రాలు సమర్పించారు. గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుగారికి నమస్కరించి తెలుపునది ఏమనగా అయ్యా మా మనవి ఏమనగా మేము గజ్వేల్ నియోజకవర్గంలో తూప్రాన్ మండల ప్రజలం తమరితో మనవి చేయునది ఏమనగా మా తూప్రాన్ మండల సమస్యలు మీ దృష్టికి తీసుకువస్తున్నాము. పరిష్కరిం చగలరని నిధులు మంజూరు చేయగలరని మా యొక్క మనవి .మా తూప్రాన్ సమస్యలు తూప్రాన్ డివిజన్ గా ఏర్పడినప్పటి నుండి ఎన్నో అదనపు భవనాల మంజూరు కోసం ఎదురుచూస్తున్నాంసీసీ రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు స్తంభాలు డిగ్రీ కళాశాల మంజూరైన కోర్టు ఏర్పాటుకు కృషి చేయగలరు .మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కు నిధులు మంజూరు చేసి పూర్తి చేయగలరు. తూప్రాన్ రింగ్ రోడ్డు ఆగిపోయింది వాటికి నిధులు మంజూరు చేయగలరు. అగ్ని ప్రమాదాల సమయంలో ఫైర్ స్టేషన్ లేక ఇబ్బందిగా ఉంది ఫైర్ స్టేషన్ మంజూరు చేయగలరు ,అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయగలరు. ఎక్సైజ్ ఆఫీస్ తూప్రాన్ లో ఏర్పాటు చేయగలరు .ఐ సి డి ఎస్ ఏర్పాటు చేయగలరుబ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి చాలా అవసరం ఎందుకంటే తూప్రాన్ డివిజన్ గా అభివృద్ధి చెందుతుంది ,కాబట్టి రైల్వే స్టేషన్ అభివృద్ధి ఎంతైనా అవసరం ఉంది. రైలు రాకపోకలు ఎక్కువ అయినందున రైల్వే బ్రిడ్జి ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎమ్మెల్యే హోదాలో ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని కోరుతున్నాం. గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిపించి మిమ్మల్ని నేరుగా కలవలేక మీకు ఓటు వేసిన పాపానికి మీ చిత్రపటానికి ఈ దరఖాస్తు ఇస్తున్నందుకు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలుగా మేము చింతిస్తున్నాం. అంటూ వినతి పత్రాలు సమర్పించారు తమ సమస్యలను చెప్పుకున్నారు అయ్యా కేసీఆర్ గారు ఫామ్ హౌస్ నుండి బయటకు రావాలని తమ సమస్యలను పట్టించుకోవాలని గ్రామాన్ని పర్యటించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి గ్రామ యువకులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రముఖ జర్నలిస్టును పరామర్శించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



మెదక్ ఏప్రిల్ 9( జనం సాక్షి)
మెదక్ పట్టణంలో బోనగిరి శేఖర్ వారి తండ్రి బోనగిరి శంకర్ ఈనెల 1 తేదీన రాత్రిమరణించినారు ఈ విషయం తెలుసుకొని గురువారం రోజు బోనగిరి శేఖర్ వారి కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఎమ్మెల్యే వెంట మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సిద్ధిరాములు ఉన్నారు.

# జకినాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

ఊర్కొండ ఏప్రిల్ 09, (జనం సాక్షి)
మండలంలోని జకినాలపల్లి, ఇప్పపహాడ్, ఊర్కొండపేట,నర్సంపల్లి,గుండ్లగుంటపల్లి గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. జకినాలపల్లి సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పనుల దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కరెంటు కోత విధిస్తున్నట్లు కల్వకుర్తి ఇన్చార్జి ఆర్. శ్రీనివాసులు తెలిపారు. సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతులు మరియు పి టి ఆర్ నిర్వహణ పనుల కారణంగా దాదాపు 8 గంటల పాటు సరఫరా నిలిచిపోతుంది. కావున ఈ గ్రామాల్లోని ప్రజలు, వ్యాపారస్తులు మరియు రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని అధికారులు కోరారు. పనులు త్వరగా పూర్తయితే నిర్ణీత సమయం కంటే ముందే సరఫరా పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.

## అనారోగ్యంతో హోంగార్డ్ బాలయ్య మరణం

- బాలయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం
- ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ

ఉర్కొండ ఏప్రిల్ 09, (జనం సాక్షి) హోంగార్డు బాలయ్య అనారోగ్యంతో మరణం తీరని లోటు అని ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు. ఊర్కొండ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నిధులు నిర్వహిస్తున్న హోంగార్డు బాలయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో



బాధపడుతూ గురువారం రోజు మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ తన సిబ్బందితో కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 50,000 వేల రూపాయల ఆర్థిక సహాయం తన సిబ్బందితో కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సబ్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ,ఉర్కొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంకోజీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో తప్పుడు కొలతలా?

- మున్సిపల్ కమిషనర్‌కు నోటీసులు

పెబ్బేరు ఏప్రిల్ 9 జనం సాక్షి : పెబ్బేరు పురపాలక కేంద్రం వనపర్తి వెళ్లే రహదారిలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో తప్పుడు కొలతలు చేశారని గత నెలలో బాధితులు శ్రీధర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ అండ్ అసిస్టెంట్ డైరెక్టర్ మమతకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని సుభాష్ చౌరస్తా నుండి పిజెపి కెనాల్ వరకు 500 మీటర్ల రోడ్డు నిర్మాణంలో భాగంగా రోడ్డుకు అటు 40, 40 ఫీట్లు విస్తీర్ణంలో డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టాలి. ఒకవైపు 40 ఫీట్లుగా డ్రైనేజీ నిర్మాణం సైతం పూర్తి చేశారు. మరోవైపు సుభాష్ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు 40 ఫీట్లుగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు. అక్కడినుండి పిజెపి కెనాల్ వరకు జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణాల్లో తక్కువ కొలతలు చేశారని, బాధితులతో అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై తక్కువ కొలతలకు డ్రైనేజీ నిర్మాణాలను చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అందుకు ఆమె ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. దీంతో మున్సిపల్ కమిషనర్ టి పి ఓ, ఏఈ, ఆర్ అండ్ బి అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

## ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి శాశ్వత తొలగింపు

గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 9 (జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ఎక్లాస్పూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా అవుట్సోర్సింగ్ విధానంలో పనిచేసిన బోయ రంగన్న గత నెల 13న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడితో బిల్లులు మంజూరు చేసేందుకు లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీకి పట్టుబడ్డారు. పంచాయతీ కార్యదర్శి రంగన్న పై నేరారోపణ రుజువు కావడంతో శాశ్వతంగా విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని అధికార యంత్రాంగం నిబద్ధతతో, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై, అవినీతికి పాల్పడే వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

మక్తల్, ఏప్రిల్ 09 (జనంసాక్షి)

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకున్న సంఘటన మక్తల్ మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గురువారం మక్తల్ మండలంలో దాసరి దొడ్డి గ్రామం వైపు వెళ్తుండగా మార్గమధ్యలో ఒక ట్రాక్టర్ ఇసుకలోడుతో వారికి అడ్డు రాగా అనుమానంతో ఆ ట్రాక్టర్ ను హెడ్ కానిస్టేబుల్ బలరాం, కానిస్టేబుల్ నరేష్ ఆపి పరిశీలించారు. టియస్ 31ఈ8251 నెంబర్ గల ట్రాక్టర్ లో ఇసుక నిండుగా ఉండగా ఎటువంటి పర్మిషన్ లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను డ్రైవర్ తో సహా మక్తల్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# చేయి చేయి కలిపి హెచ్ఐవి/ఎయిడ్స్‌లను నిర్మూలిద్దాం





నాగర్ కర్నూల్, ఏప్రిల్ 9 (జనంసాక్షి): చేయి చేయి కలుపుదాం హెచ్ఐవి వ్యాప్తిని అరికడితో మరియు నిర్మూలిద్దాం అని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలు భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీలో (రెడ్ రన్) అందరిచే డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. తదినంతరం జెండా ఊపి రెడ్ రన్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, హెచ్ ఐవి వ్యాప్తి, నివారణ, చికిత్స గురించి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని క్షేత్ర సహాయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ ఉషారాణి, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రవి శంకర్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ రఫీక్, డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ వాణి, డాక్టర్ సృజన, నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, దిశా సిపిఎం రమేష్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, సిబ్బంది పాల్గొన్నారు

**ఎయిడ్స్‌పై అవగాహనతో వ్యాధి నిర్మూలన**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 9 (జనం సాక్షి); ఎయిడ్స్ వ్యాధి సంక్రమించకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో గురువారం ఎయిడ్స్ వ్యాధి నిర్మూల నకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసు పత్రి వద్ద ఎయిడ్స్ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కృష్ణవేణి చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో అతిధులు, వైద్యాధికారులు, నర్సింగ్,మెడికల్ కళాశాలల విద్యార్థులు ఎయిడ్స్ నిర్మూలనపై ముద్రించిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది హెచ్ఐవి వైరస్ కారణంగా సంక్రమించే ఒక వ్యాధి అని,ఇది శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుందన్నారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర, ప్రోగ్రాం అధికారి రాజు, ఇతర వైద్యాధికారులు,డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 9 (జనం సాక్షి): ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద నాలుగో రోజు ఎయిడ్స్ పై అవగాహన, నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రెడ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత , డి సి హెచ్ ఎస్ శివ దయాల్, నర్సింగ్ కాలేజ్ బాలికలు హాజరై, ఈ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు.ఈ నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి రామ్ దాస్ చౌరస్తా వరకు వరకు ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పిస్తూ ఈ రెడ్‌రన్ వాకథాన్ ర్యాలీని చేపట్టారు. రాందాస్ చౌరస్తాలో ఎయిడ్స్ నివారణపై అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ. ఎటువంటి భయోందాలకు గురికాకుండా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించుకోవాలని పాజిటివ్ అని నిర్ధారణ అయితే తగు జాగ్రత్తలు తీసుకుంటూ హెచ్ఐవి వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో, పట్టణాల్లో ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు కళాజాతలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని, వ్యాధి గురించి సరైన సమాచారం తెలుసుకోవాలని కోరారు. ర్యాలీలో వైద్య అధికారులు, ఆశాలు, సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతిలో ప్లకార్డులు పట్టుకొని "ఎయిడ్స్ నివారణ" నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్ ,ఇతర సంబంధిత వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్జీఓలు, తదితరులు పాల్గొన్నారు.




## గొల్లపల్లి చీర్కపల్లి రైతులకు అండగా ఉంటా

**మాజీ మంత్రి హరీష్ రావు**

రేవల్లి, ఏప్రిల్ 10 (జనంసాక్షి) గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించాలని ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే నిర్ణయించింది కానీ..! ఏదుల రిజర్వాయర్ పూర్తి అవ్వడంతో గొల్లపలి రిజర్వాయర్ అవసరం లేదని 2018 లోనే అదే బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. మేము అన్నీ సిద్ధం చేసి పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం గొల్లపల్లి రిజర్వాయర్ మళ్ళీ నిర్మించాలనుకుంటుంది. మీకు దమ్ముంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తొందరగా పూర్తిచేయండి. ఎదుల రిజర్వాయర్ పై ఓటి ఏర్పాటు గత ప్రభుత్వం హయాంలోనే చేయడమైనది. ఆ ఓటి ద్వారా వనపర్తి జిల్లాలోని లక్ష ఎకరాలకు నీరును పారించవచ్చని అన్నారు. కాంట్రాక్టుల కోసము ప్రాజెక్టు ప్రతిపాదన తీసుకువచ్చారని, పాలమూరు జిల్లాను ఆగం చేసిన కాంగ్రెస్ నాయకులు నేడు రిజర్వాయర్లు ప్రతిపాదించడం విడ్డూరంగా ఉందన్నారు. పాలమూరు జిల్లాను ప్రాజెక్టులపై పేర్లు మార్చి పెండింగ్లో పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. మీ కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం రైతులను ఆగం చేయవద్దని అన్నారు. వలసల జిల్లాగా మార్చింది గత కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శించారు. బానిస మనస్తత్వం నుండి ఇంకా బయటికి రాని వాళ్ళు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని అన్నారు. అవసరం లేని చోట రిజర్వాయర్లు నిర్మించవద్దు, రాష్ట్ర ప్రజల సొమ్మును ఆగం చేయొద్దని రైతులతో దీక్ష వీరేమోంప చేయడానికి ఇక్కడికి వచ్చానని అన్నారు. అసెంబ్లీలో గొల్లపల్లి చీరకపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనను ఉపసంహరించుకునే విధంగా అసెంబ్లీలో మీ తరఫున పోరాటం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.



# ఆర్టిజన్ కార్మికుల... ఏపీఎస్ఈబిరూల్స్ సాధించే వరకు ఉద్యమం ఆగదు



నారాయణపేట ఏప్రిల్ 9(జనం సాక్షి):తెలంగాణలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత ఉద్యో గులతో సమానంగా ఏపీఎ స్.ఈబి. రూల్స్ వర్తించేవ రకు ఉద్యమం విరమించేది లేదని 1104 యూనియన్ నారాయణపేట సర్కిల్ ప్రచార కార్యదర్శి జె.వెంక టేష్ ,లక్ష్మీకాంత్ గురువారం రెండవ రోజు సమ్మెలో పాల్గొని స్పష్టం చేశారు .గత ముప్పై ఏళ్ల నుండి విద్యుత్ శాఖ ను నమ్ముకొని విధులు నిర్వహిస్తుంటే ప్రభుత్వం వారి పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం పట్ల కార్మికులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజ న్ కార్మికులకు జీవితంలో వ్యత్యాసం వహించడం ప్రభుత్వం వారి పట్ల తీరని అన్యాయం చేస్తుందిని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికు లకు ప్రత్యేక జీ.వో ను తీసుకు వచ్చి , ఒకే సంస్థలో రెండు జీవోలు అమల వుతున్నది కేవలం ఈ విద్యుత్ శాఖలో మాత్రమేనని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విధానం వల్ల కార్మికులకు గొడ్డలిపెట్టుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ని నమ్ముకుని చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమ విధుల పట్ల యాజమాన్యం సరైన నిర్ణయం తీసుకోటంలో తాత్సారం చేస్తున్నరని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సర్వీసులో వారికి దక్కాల్సిన హక్కులు కోల్పోతున్నారు.చాలా మంది ఆర్టీజన్ప కార్మికులు పదవి విరమణ కు దగ్గర గా ఉన్నారు. ఈ కార్మికులు పదవి విరమణ అయిన తరువాత ఖాళి చేతులతో ఇంటికి వెళ్లాల్సిన దుస్థితి ఉందన్నారు.ఆర్టిజన్ కార్మికులంతా టివిఏఈ జే.ఏ.సి.గా రాష్ట్ర నాయక త్వం ఏర్పడి ట్రేడ్ యూని యన్ ల మద్దత్తు కోరారు. ఈ ధర్నాకు 1104 యూనియ న్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి బాబా మద్దత్తు తెలిపారన్నారు.ఆర్టిజన్ కార్మికుల్లో కొత్త ఉత్సాహం కనపడుతోందనీ,కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్, విద్యా అర్హతను బట్టి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఆందోళన ఉధృతంలో భాగంగా నిర్వహించే వంటా వార్పు కార్యక్రమంలో పెద్ద ఎత్తున తరలి రావాలని 1104 యూనియన్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి జే.వెంకటేష్ కోరారు.రెండో రోజు సమ్మెలోనారాయణపేట సర్కిల్ అధ్యక్షుడు గోవింద్ రాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు,327 మహమ్మద్,కే.ఎల్ శ్రీనివాస్,ఎస్ సి ఎస్టీ వెంకటన్న, గోవింద్,దేవన్న,టివి జే ఏ సి చైర్మెన్ నర్సింలు,జిల్లా కన్వీనర్ దిల్ దార్,రమేష్,బాలరాజు,లక్ష్మి కాంత్,వినోద్ కుమార్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలి : డిటిడిఓ మధు



ఖిల్లా ఘనపురం, 9, ఏప్రిల్, (జనం సాక్షి) : ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లోని స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలను గురువారం డిటిడిఓ మధు ఆకస్మిక చేశారు ప్రధానోపాధ్యాయులు కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు అనంతరం పాఠశాలలోని భోజనశాల స్టోర్ గది పరిశీలించి ప్రధానోపాధ్యాయులు హరిలాల్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం డిటిడివో మధు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమన్వయ లోపం ఇక్కడ కనిపిస్తుందని ఉపాధ్యాయులు అందరూ కలిసిమెలిసి ఉండి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని వారికి సూచించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు విద్యార్థులను ఎలాంటి వ్యక్తి గత పనులకు వాడుకోకూడదని ఉపాధ్యాయులకు తెలిపారు ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పండ్లు గ్రుడ్లు ఇవ్వలని సూచన చేశారు ఈ పాఠశాలకు భంగం కలిగేలా ఎవ్వరు పునుకున్న వారి పై తాగు చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయు లకు తెలపడం జరిగింది అన్నారు, సామాజిక మధ్యమాలు వస్తున్న వార్తలని ఎవరు నమ్మొద్దని ఇక్కడ విద్యార్థులపై ఎవరు పెత్తనం చేయలేదని కావున సామాజిక మధ్యమాలలో పోస్టులు పెడుతున్న వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డిటిడిఓ మధు మీడియాకు తెలపడం జరిగింది ఇక్కడ విద్యార్థులపై ఎలాంటి ఆ సాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించినట్లు ఉపాధ్యాయులు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పనిష్మెంట్ చేస్తామని అన్నారు అయన తో పాటు ప్రధానోపాధ్యాయులు హరిలాల్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ ప్రియాంక ను అభినందించిన డి.ఎం. హెచ్.ఓ.



గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 9 (జనం సాక్షి); ఉత్తమ సేవలు అందించినందుకు గద్వాల జిల్లా కేంద్రంలోని రాంనగర్ బస్తీ దవాఖాన డాక్టర్ ప్రియాంక ను అభినందించిన డిఎంహెచ్వో డాక్టర్ జె. సంధ్యా కిరణ్మయి.

వరల్డ్ హెల్త్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా, బస్తీ దవఖాన రాంనగర్ జోగులాంబ గద్వాల జిల్లా లో ఉత్తమ సేవలందించినందుకు బెస్ట్ మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ ప్రియాంక కి, గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పెంచికలపాడు లో ఉత్తమ సేవలు అందించినందుకు ఎం ఎల్ హెచ్ పి నందకిషోర్, ఏఎన్ఎం సాలమ్మకి రవీంద్ర భారతి హైదరాబాద్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఈనెల 7 న మెమెంటో, ప్రశంషాపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గురువారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో,జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సంధ్యా కిరణ్మయి, డాక్టర్ ప్రియాంక ని అభినందించారు.

ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, డాక్టర్ ప్రియాంక కు అభినందనలు తెలిపారు. వైద్య సిబ్బంది అందరూ కూడా మంచిగా పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని సందర్భంగా డి ఎం హెచ్ ఓ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ రాజు, డాక్టర్ ప్రసూన, డాక్టర్ అస్గర్ అలీ,ఆఫీస్ సూపరింటెండెంట్ ముని ప్రసాద్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కోట్ల మధుసూదన్ రెడ్డి, వరలక్ష్మి,శివన్న, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



## మినీ ట్యాంక్ బండ్‌పై అమరవీరుల స్తూపం తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించాలి

**- మంత్రి శ్రీహరికి వినతి పత్రం అందించిన వార్డ్ కౌన్సిలర్ అల్కురి పావని**

మక్తల్, ఏప్రిల్ 09 (జనంసాక్షి) : మక్తల్ నియోజకవర్గంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద తెలంగాణ అమరవీరుల స్తూపంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరుతూ రాష్ట్ర పాడి పశుసంవర్ధక మత్స్య డైరీ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి 16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల స్మారకంగా స్థూపంను మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్, రంజాన్ రాజా, బాసిద్బిన్ ఉమర్, మహమ్మద్, వలియోద్దీన్, అక్కల రాకేష్, రమేష్, వల్లంపల్లి ప్రవీణ్ కుమార్, అమ్రేష్, కదేచూర్ రాజేష్, దామరగిద్ద రాము, తదితరులు పాల్గొన్నారు

## అమరవాయిలోచలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్



మల్దకల్ ఏప్రిల్ 9(జనంసాక్షి) మండల పరిధిలోని అమరవాయి స్టేజిలో గురువారం చలివేంద్రాన్ని గ్రామ సర్పంచు తూము కృష్ణారెడ్డి ప్రారంభించారు.వేసవి ఎండలు దృష్ట్యా ప్రజలు వడదెబ్బ తలకుండగా జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసరమైతే బయటకు రావాలని ఆయన సూచించారు.ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రయాణికులకు బాటసార్లకు ఈ చలివేంద్రం ఎంతోఉపయోగపడుతున్నాయి.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్,జిహెచ్ఎం నరేష్, మాజీ ఉపసర్పంచ్ తిమ్మప్ప, వార్డు సభ్యులు నాగన్న, వెంకటన్న,గ్రామస్తులు తిమ్మారెడ్డి,మహేష్,శ్రీధర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కల్వకుర్తి గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థిని ఎంపిక

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 9,జనంసాక్షి:-ఇటీవల జరిగిన అండర్-20 (ఖ-20) రంగారెడ్డి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికల్లో టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ సీఓఈ (బాలికల) కల్వకుర్తి విద్యార్థిని ఈ.సింధు అద్భుత ప్రతిభ కనబరిచింది. ఆమె 400 మీటర్లు,800 మీటర్ల పరుగు పందట్లల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని బంగారు పతకాలను సాధించింది.

ఈ విజయంతో సింధు ఈ నెల 11,12 తేదీల్లో హన్మకొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది.తమ విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పట్ల ప్రిన్సిపాల్ స్వరూప, వైస్ ప్రిన్సిపాల్స్ ప్రీతి,విజయ,పీడీ,పీఈటీ నిర్మల, అనిత ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. సింధు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల బృందం సిబ్బంది ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.





## పేకాట స్థావరంపై పోలీసుల దాడి 7గురిపై కేసు : రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి

నారాయణపేట ఏప్రిల్ 9 (జనం సాక్షి): నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మన్‌పాడు గ్రామంలో గురువారం పేకాట ఆడు తున్న వారిపై రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రూ.4,330 నగదు, 04 సెల్ ఫోన్లు, 02 ద్విచక్ర వాహ నాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించామని తెలిపారు. ఈ ఘటనపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## నాగర్ దొడ్డి గ్రామ సర్పంచ్ భర్త తెలంగాణ జాగృతిలో చేరిక




మల్దకల్ ఏప్రిల్ 9(జనంసాక్షి) మండలంలోని నాగర్ దొడ్డి గ్రామ సర్పంచ్ కే వెంకటేశ్వరమ్మ భర్తసత్యన్న హైదరాబాదులోని గురువారంతెలంగాణ జాగృతి కార్యాలయంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారిని కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## వోల్టేజ్ సమస్య పరిష్కారించాలి

మక్తల్, ఏప్రిల్ 09 (జనంసాక్షి)
మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 1,2వ వార్డుల పరిధిలో ని టీచర్స్ కాలనీ, వినాయక్ నగర్‌లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు దేవరింటి నరసింహారెడ్డి విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 1,2 వ వార్డుల పరిధిలో ని టీచర్స్ కాలనీ, వినాయక్ నగర్‌లో వోల్టేజ్ సమస్య ఉన్నందున ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీనివాస కాలనీ, అంజనాద్రి కాలనీలో కొత్త లైన్లు ఏర్పాటు చేయాలని, రజక వాడలో ఇండ్ల మధ్య ప్రమాదకరంగా ఉన్నటువంటి విద్యుత్ లైన్ తొలగించి కేబుల్ వెయ్యాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు.



## పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదు ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు : జిల్లా ఎస్పీ



నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 9(జనం సాక్షి):ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసులు“ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు” విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధానం ద్వారా బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే పోలీసులు బాధితుల నివాసానికి లేదా వారికి అనుకూలమైన ప్రదేశానికి వెళ్లి ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదు రాయలేని పరిస్థితుల్లో పోలీసులే బాధితుడి వాంగ్మూలాన్ని వారి భాషలో నమోదు చేసి, చదివి వినిపించి సంతకం తీసుకొని అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ప్రతిని అందజేస్తారు. ప్రత్యేకంగా మహిళలు,పిల్లలు మరియు బలహీన వర్గాల వారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. లైంగిక నేరాలు,హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహ నిరోధక చట్టాలకు సంబంధించిన కేసుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారు. అవసరమైతే ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం నమోదు చేస్తారు. పోలీసులు సంఘటన స్థలాన్ని రక్షించి, సాక్ష్యాలను సేకరించే చర్యలు వెంటనే ప్రారంభిస్తారు. ఈ విధానం వల్ల ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతమవుతుంది, ఆలస్యం తగ్గుతుంది, అలాగే బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఇబ్బంది తగ్గుతుంది. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. నారాయణపేట జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.

## గ్రామ కంఠం కోట బురుజు స్థలంను కాపాడండి



అయిజ (జనం సాక్షి) ఏప్రిల్ 9
అయిజ మండలం తాసిల్దార్ కి తూముకుంట గ్రామ యువకులు గ్రామ అభివృద్ధి కోసం వినతి పత్రం ఇచ్చారు.
తూముకుంట గ్రామం పంచాయతీ పరిధిలో కోట బురుజు స్థలం, గ్రామ కంఠం, కొంతమంది వ్యక్తులకు కబ్జా చేస్తూ అన్యాక్రాంతం అవుతుంది. సొంత పట్టా భూమి లాగా దౌర్జన్యంగా అమ్ముకుంటున్నారు. గ్రామ అభివృద్ధి అవసరాల కోసం ప్రభుత్వ భవనాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వ స్థలం లేదు. అందుకు మా గ్రామ యువకులు ప్రజలు కలిసి మా గ్రామ అభివృద్ధి అవసరాల కోసం మిగిలి ఉన్న కోట బురుజు, భూమి గ్రామ కంఠం స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి సర్వే చేయించి కాపాడలని కోరారు. మా గ్రామ అభివృద్ధి భవనాల కోసం గ్రామ పంచాయతీలో నమోదు చేయలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



– డీఎంహెచ్వో డాక్టర్ జి సంధ్య కిరణ్ మై
మల్దకల్ ఏప్రిల్ 9(జనంసాక్షి)
ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు వైద్య బృందాలు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి అన్నారు. గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిని డిఎంహెచ్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు అధికంగా చేయాలన్నారు. ల్యాబ్, ఫార్మసీ,ఇతర విభాగాలను, డెలివరీ రూమ్,ఫార్మసీ స్టోర్, వ్యాక్సిన్ స్టోర్,ఆయుష్ విభాగంసందర్శించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అక్కడ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మల్దకల్ స్టాఫ్ తో సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో ప్రోగ్రామ్ అధికారి ప్రసూనరాణి, డా.సంధ్య,డిపి హెచ్ ఎన్ వరలక్ష్మి,డాక్టర్ రాజు,డాక్టర్ స్వరూపరాణి, డాక్టర్ జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక బడిబాట విద్యార్థుల నమోదు కార్యక్రమం



మల్దకల్ఏప్రిల్ 9 (జనంసాక్షి)
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, పాఠశాలలో ఉన్న మౌళిక వసతులను,నాణ్యమైన విద్య అందించడానికి ఉపాద్యాయులు చేస్తున్న కృషిని,ఆటలు,పాఠ్యేతర అంశాలకు కూడా ఇస్తున్న ప్రాధాన్యతను తెలియ జేస్తూ మండల పరిధిలోని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం గురువారం బూడిదపాడు,పవనంపల్లి,మంగంపేట గ్రామాలలో ప్రత్యేక బడిబాట నమోదు కార్యక్రమం చేపట్టారు. మూడు గ్రామాలలో ఉన్న 5 వతరగతి విద్యార్థులలో ఒకరు మినహా అందరూ 6 వ తరగతిలో నమోదు కావడానికి ఆసక్తి చూపించి సంసిద్ధతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు నరేష్, బూడిదపాడు,పావనంపల్లి, మంగంపేట సర్పంచులు తూము కృష్ణా రెడ్డి, రాజేశ్వరి,వెంకటేష్ ,అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మన్ రాఘవేంద్రమ్మ,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లలిత, భాస్కర్, శ్రీరాములు, అమరవాయి పాఠశాల ఉపాద్యాయులు అనిత, సుమలత,అక్షితుడు,ఋషి రాజు,ధనుంజయ, ఆనంద్,సరిత,రవి,అరుణ రాణిలు పాల్గొన్నారు.



## దాహార్తి తీర్చేందుకు అంబలి కేంద్రం ఏర్పాటు

### – మున్సిపల్ చైర్మన్ ఎస్ఎల్ ఎన్ మాధవి రమేష్

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 9 జనం సాక్షి
వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,సౌజన్యంతో అంబలి కేంద్రం, చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురువారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,ఈ అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. మండుతున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని వివిధ పనుల నిమిత్తం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈ అంబలి కేంద్రం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇట్టి అంబలి కేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల తిరుపతయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, కదిలే రాములు, క్యాంపు కార్యాలయం సిబ్బంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలి

చేసిన సిటీ స్కాన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో అందించిన సిటీ స్కాన్ యంత్రాన్ని పరిశీలించారు. రోగులకు సిటీ స్కాన్ యంత్రం ద్వారా మెరుగైన సేవలను అందించాలని, స్కానింగ్ అనంతరం రోగులకు నివేదికలను సమయానికి అందించాలని వైద్యులను ఆదేశించారు. త్వరలోనే సిటీ స్కాన్ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించేందుకు తేదీ ఖరారు చేయడం జరుగుతుందని అందుకు తగ్గట్టు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిజిహెచ్ సూపర్డెంట్ అరుణ కుమారి ఆర్ఎంవో రెడ్డి కుమారి, ఇతర వైద్యులు, తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటాలి : ఎంపీ డీకే





నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 9(జనం సాక్షి): గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యం వెలికి తీసి వారి సత్తాను ప్రపంచానికి చాటే ఉద్దేశ్యంతోనే ప్రధాని సంసద్ ఖేల్ ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ప్రధాని సంసద్ ఖేల్ ఉత్సవాలను బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,బి.కొండయ్య,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ఖేల్ ఉత్సవాల కన్వీనర్ జనార్ధన్ ,జిల్లా కన్వీనర్ డో కూరు తిరుపతి రెడ్డి లతో కలిసి ఘనంగా ప్రారంబించారు.అనంతరం జరిగిన సభలో ఎంపీ డి కే అరుణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక దేశ క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు.ప్రధాని ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని అన్నారు.దాంతో గ్రామీణ స్థాయిలో ఆణిముత్యాలు ఎందరో ఉన్నారని వారిని వెలికి తీసి ప్రపంచానికి పరిచయం చేయడం కోసమే దేశవ్యాప్తంగా క్రీడలు నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యం చాటాలని కోరారు.వచ్చే ఏడాది మరింత ఘనంగా పార్లమెంటు పరిధిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని అన్నారు.ఈ క్రీడా పోటీల్లో క్రీడాకారులు తమ నైపుణ్యం క్రీడా స్పూర్తిని ప్రదర్శించాలని అన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి కౌన్సిలర్లు,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,జిల్లా,నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో వైభవంగా హిందూ సమ్మేళనం








జడ్చర్ల, ఏప్రిల్ 9 (జనంసాక్షి): పట్టణంలోని రంగారావుతోట బస్తీ హిందూ సమ్మేళన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక గౌడ ఫంక్షన్ హాల్‌లో హిందూ సమ్మేళనం కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించబడింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల వేళ, హిందూ సమాజంలో చైతన్యం నింపడమే లక్ష్యంగా జరిగిన సమ్మేళనానికి భక్తులు, హిందూ బంధువులు వేల సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ విశ్వామిత్ర తపోభూమి (శంషాబాద్) పీఠాధిపతి శ్రీ భక్త సురేష్ స్వామీజీ తన అమృత ప్రవచనాలతో సభికులను మంత్రముగ్ధులను చేశారు. ధర్మం, సంస్కృతి, జాతీయ చైతన్యంపై ఆయన మార్గదర్శకమైన సందేశాన్ని అందించారు. హిందూ ధర్మం కేవలం ఒక మతం కాదని, అది ఒక ఉన్నతమైన జీవన విధానమని, ప్రపంచ శాంతికి అది మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సత్సంకల్పాన్ని అలవర్చుకుని, ఆధ్యాత్మిక చైతన్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సంఘశక్తియే కలయుగంలో ప్రధానమని, మన దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టేందుకు హిందూ ఐక్యత ఎంతో అవసరమని స్వామీజీ ఉద్ఘాటించారు. 1925 నుండి నేటి వరకు ఆర్‌ఎస్ఎస్ చేస్తున్న నిరంతర కృషిని ప్రశంసించారు. కులాలకు అతీతంగా హిందూ సమాజం ఐక్యం కావాలని, మన సంస్కృతిని కాపాడుకోవడమే మన కర్తవ్యమని సందేశం ఇచ్చారు. హిందూ ధర్మ పరిరక్షకులు శ్రీ యోగేష్ ప్రభు మాట్లాడుతూ హిందూ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి సంఘటిత శక్తి అవసరమని పిలుపునిచ్చారు. ధర్మ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన మూలాలను, సంస్కృతిని కాపాడుకోవడంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని భావితరాలకు అందించడంలో ఇలాంటి సమ్మేళనాలు ఎంతో దోహదపడతా యని వివరించారు. రంగారావుతోట బస్తీ ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ సమా జంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొంది ంచేందుకు, సత్సంకల్పంతో కూడిన ఐక్యతను చాటేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలిచిందని తెలిపారు. సమ్మేళన ప్రాంగణమ ంతా ఆధ్యాత్మిక శోభతో, జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగింది. జడ్చర్ల హిందూ బంధువులు తమ కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పట్టణానికి చెందిన అక్షర కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థులు ఆలపించిన శ్రీరాముని గాథ నాటకం చూపరులను ఆకట్టుకుంది. సమ్మేళన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ కార్యదర్శికి ఘనంగా సన్మానం

వెల్దండ ఏప్రిల్ 09 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన నూతన డిసిసి నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గంలో మండలానికి చెందిన బాణావత్ శంకర్ నాయక్ ను జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది. దీంతో గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు డిసిసి కార్యదర్శని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి డిసిసి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శంకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ నాయక్ , శ్రీను నాయక్, మున్నా నాయక్, వినోద్ నాయక్, సురేష్ నాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ కమిటీలో పెబ్బేర్‌కు ప్రాధాన్యం





పెబ్బేరు ఏప్రిల్ 9 (జనం సాక్షి) : వనపర్తి జిల్లా నూతన అక్రిడేషన్ కమిటీ లో పెబ్బేరు సీనియర్ జర్నలిస్టులకు ప్రాధాన్యత చోటుచేసుకుంది. రెహమాన్ ఈ దక్కన్ పత్రికలో రెండున్నర దశాబ్దాలుగా సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న మహమ్మద్ నసిరుద్దీన్, ఈనాడు దినపత్రికలో మూడు దశాబ్దాలుగా పనిచేసి, ఇటీవల నేటి మన దేశం పత్రికలో పనిచేస్తున్న బుస్సా రమేష్ లను కమిటీ ఏకగ్రీవంగా నియమించింది. అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. మొదటిసారి కమిటీలో పెబ్బేరుకు ప్రాధాన్యత చోటు చేసుకోవడం పట్ల పెబ్బేర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్, సీనియర్, జూనియర్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు తదితరులు హర్షం తెలిపారు.

# భర్త మీద కోపంతో భార్యపై దాడి..



అవుటి సాయ వ్వ, అవుటి బంద్యప్ప, భూతాలే వైద్యనాథ్, కోటగిరి రాములు అనే వ్యక్తుల వద్ద డబ్బులు తీసుకుని మోసం చేశాడని ఆరోపించారు.

దీంతో భర్త మీద కోపంతో తమ గ్రామంలో అంగన్వాడీ విధులకు వచ్చిన వసంతకుమారిని జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లి గ్రామస్తులు చెట్టుకు కట్టేసి కొట్టారు. అంతేకాకుండా జుట్టు కత్తిరించి గాడిదపై ఊరంతా ఉరేగిస్తామని తీవ్ర బెదిరింపులకు దిగారు. తాను ఏ తప్పు చేయలేదని.. తనను కొట్టొద్దని వసంత కుమారి ఎంత వేడుకున్నా కనీసం కనికరించని గ్రామస్తులు ఆమెపై ఇష్టం వచ్చినట్లు దాడి చేశారు.

చెట్టుకు కట్టేసి ఆమెను గంటకు పైగా తీవ్ర చిత్ర హింసలకు గురిచేశారు. వసంత కుమారి,భర్త గ్రామంలోని పలువురు వద్ద నుంచి ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వలేదని వారు ఆరోపించారు. ఇక ఆమె భర్తపై ఉన్న కోపంతో దీనితో ఎలాంటి సంబంధం లేని వసంత కుమారిపై గ్రామస్తులు విచక్షణారహి తంగా దాడికి పాల్పడ్డారు. చివరికి గ్రామ పెద్దలు జోక్యం చేసుకుని మాట్లాడటంతో వసంత కుమారిని విడిపించారు.

ఈ ఘటనపై బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ ఘటన కాస్తా మీడియా, సోషల్ మీడియాలో వైరల్ కావ డంతో నెటిజన్లు తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. చేయని తప్పుకు ఆ మహిళను చిత్రహింసలకు గురి చేసిన వారిని తీవ్రంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆమె భర్త తప్పు చేస్తే.. అతడికి శిక్ష విధించాలి గానీ మహిళను ఎందుకు కొట్టారని ప్రశ్నిస్తు న్నారు.

# సింగూర్ నీటి విడుదలకు మంత్రి హామీ

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 9 (జనం సాక్షి): సచివాలయంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని గురువారం కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు . 0.3 టిఎంసి ల నీటిని వెంటనే సింగూర్ నుండి ఘనపూర్ ఆయకట్ట కు విడుదల చేయాలని మంత్రి ని కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. సీఎం తో మాట్లాడి నీటి విడుదల చేయించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారన్నారు . ఈ ఒక్క తడితో కొల్చారం మండలంలోని రైతులకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలియపరుస్తూ ఒక రిక్వెస్ట్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, చిన్నదర్పూర్ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, చిన్న గణపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గజ బోయిన అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర శేఖర్, నైట్ కోటి రమేష్ పాల్గొన్నారు.





# వరి పంట సాగులో జాగ్రత్తలు పాటించాలి

పెద్ద శంకరంపేట ఏప్రిల్ 9 (జనం సాక్షి) : మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ. పెద్ద శంకరంపేట్... రైతులు వరి పంట సాగులో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పెద్ద శంకరంపేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామ శివారులో వరి పంటను ఆయన పరిశీలించారు.. వరి పంటలో ముందు దశ నుండి కోత దశ వరకు యాజమాన్య పద్ధతులు అత్యంత కీలకమని వివరించారు. ఈ సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చని రైతులకు వివరించారు. వాతావరణం లో తేమ ఎక్కువగా ఉంటే పొడ తెగులు సోకే ప్రమాదం ఉంటుందని ముందస్తు జాగ్రత్తగా తీసుకోవాల్సిన మందులు వివరాల గురించి రైతులకు వివరించారు... ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సుభాష్ రైతులు మల్లేశం సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌ను కలిసిన రైతు సంఘం నాయకులు



సదాశివాపేట ఏప్రిల్ 9 ( జనం సాక్షి)
సదశివాపేట నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన హరిచంద్ర ప్రసాద్ ను తెలంగాణా మంజీరా రైతు సమాఖ్య తరపున సంగం అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఆయన వెంట రైతు నాయకులు, వెంకట్ రావు, జాలిల్, సత్య నారాయణ, సంగమేశ్వర్ రెడ్డి, రాజేందర్ ఉన్నారు. ఈ సందర్భంగా పృధ్వీరాజ్ మాట్లాడుతూ.. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని తెలిపారు.

# తహసిల్దార్‌ను కలిసిన బిజెపి నేతలు

సదాశివపేట ఏప్రిల్ 9(జనం సాక్షి)
సదాశివపేట మండలం నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన హరిచంద్ర ప్రసాద్ ని సదాశివపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్ణం ఆదిత్య నాయకులతో కలిసి గురువారం సదాశివపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల జనరల్ సెక్రెటరీ నామ హరీష్, జగన్నాథ్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, నాగరాజు, సుభాన్, ప్రసాద్, అనిల్, ప్రశాంత్, దుర్గారాజ్, శ్రీకాంత్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణ మృతదేహానికి నివాళులర్పించిన సంఘం సభ్యులు

మల్దకల్ ఏప్రిల్ 9 (జనంసాక్షి)జోగులాంబ గద్వాల జిల్లా దివ్యాంగుల సేవా సంఘం సభ్యులు మల్దకల్ మండలం దాసరపల్లి గ్రామానికి చెందిన కృష్ణ అకాల మరణాన్ని తెలుసుకున్న గురువారంజిల్లా దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు బాబు చంటి కృష్ణ మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.జిల్లా సేవా సంఘం అధ్యక్షుడు టెంకాయల బాబుచంటి మాట్లాడుతూ జిల్లా దివ్యాంగుల సేవా సంఘం తరపున దివ్యాంగుల హక్కుల సాధనకై ఎన్నో ఉద్యమాల్లో ఎన్నో సేవా కార్యక్రమంలో దాసరపల్లి కృష్ణ మరణం జిల్లా సేవా సంఘానికి తీరనిలోటు అన్నారు.భార్య పిల్లలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తమవంతుగా అంత్యక్రియల నిమిత్తం జిల్లా సేవా సంఘం తరపున జిల్లా



దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు టెంకాయల చంటి 5000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జయంతుడు,కృష్ణ,సతీష్, ముని,ఆటో బాషా. హనుమంతు,తిమ్మప్ప, తదితర దివ్యంగుల పాల్గొని మృతదేహానికి నివాళు లర్పించారు.

# బిజ్వారంలో చలివేంద్రం ప్రారంభం



మల్దకల్ ఏప్రిల్ 9(జనంసాక్షి)
చలివేంద్రాలతో బాటసారుల దాహార్తి తీరుతుందని ఎస్సై కే. శ్రీహరిఅన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలోవైయస్సార్ సర్కిల్ దగ్గర గురువారంచలివేంద్రాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో మల్దకల్ ఎస్సై కొండ శ్రీహరి, శ్రీనివాసరెడ్డి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రస్తుతం ఎండలు అత్యధికంగా ఉండడంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని చెప్పారు.ప్రజలు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలోగ్రామపంచాయతీ కార్యదర్శి, బసిరెడ్డి,ఉపసర్పంచ్ కర్రన్న, గ్రామ నాయకులు మీసాల రాజారెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,వినయ్ కుమార్ రెడ్డి, గోకారన్న,సుభాన్,తెలుగు కృష్ణమూర్తి,మాజీ సర్పంచ్ కృష్ణ,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో.. రూ. లక్షలు పంచేశారు..

మున్సిపల్ ఎన్నికల్లో ఖర్చులో 'కింగ్' అనిపించుకున్న నాయకులు,లెక్కలు చెప్పడంలో మాత్రం 'జీరో' అయ్యారట,లెక్క చెప్పకపోతే వచ్చే ఎన్నికల్లో అనర్హత వేటు వేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారని సమాచారం.లెక్కలు చెప్పే విషయంలో అభ్యర్థులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై ఎన్నికల సంఘం ద్వారా వేటు పడే అవకాశాలు కూడా ఉన్నాయి. ఎవరైనా లెక్క తప్పినట్లయితే భవిష్యత్తులో పోటీ చేయకుండా చర్యలు తీసుకునే అవకాశాలూ లేకపోలేదు.


# నూతన రేషన్ షాప్ ప్రారంభించిన సర్పంచ్



వెల్దండ ఏప్రిల్ 09 (జనంసాక్షి) :
వెల్దండ మండల పరిధిలోని పలుగు తండా లో నూతనంగా నిర్మించిన రేషన్ షాప్‌ను సర్పంచ్ రమేష్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్ మరి ఉప సర్పంచ్ అనిత పంతుతో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించిన ఈ రేషన్ షాప్ ద్వారా ఇకపై లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాటల్లో కాదు పనుల్లో అభివృద్ధి చూపిస్తున్న నాయకుడు రమేష్ అని గ్రామస్తులు అన్నారు. మాజీ సర్పంచ్ బక్య నాయక్, వార్డ్ సభ్యులు వెంకటయ్య, శాంతి అంజ్య, భీమా, సంతోష్ ,గమ్య, మాజీ వార్డ్ సభ్యులు లాలు, శంకర్, నాయక్ బీక్కు , గ్రామ పెద్దలు ధర్మ నాయక్, కిష్ట, జైపాల్, లచ్య, సేవ్య, పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం : సర్పంచ్ పవన్

మెదక్ ఏప్రిల్ 9 (జనం సాక్షి)
మెదక్ గ్రామ పరిశుభ్రతే ప్రధాన లక్ష్యంగా గ్రామ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మెదక్ మండలం మక్త భూపతిపూర్ సర్పంచ్ కొమ్ము పవన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మెదక్ మండలంలోని మక్త భూపతిపూర్ గ్రామంలోని అన్ని వీధులలో మురికి కాలువలను శుభ్రం చేయించారు. మురికి కాల్వలలో మురికి నీరు నిలవకుండా పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించినట్లు సర్పంచ్ పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 2వ రోజు కొనసాగుతున్న విద్యుత్ ఆర్టిసన్ల ఉద్యోగుల సమ్మె




గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 9 (జనం సాక్షి); విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని విద్యుత్ ఆర్టిసన్ జేఏసీ జిల్లా చైర్మన్ శివ ప్రసాద్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు ఆనాటి శాసనసభ పక్ష నేత,ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టిసన్ ఉద్యోగుల సమస్యలు ఖచ్చితంగా పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు.నేటికీ అధికారం చేపట్టి 18 నెలలు అయినా నేటికీ మా ఆర్టిసన్ సమస్యల గురుంచి కనీసం మాట్లాడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంస్థలో 23మంది ఆర్టిజన్ ఉద్యోగులకు స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తమకు ఏపీ ఎస్ ఇబి రూల్స్ అమలు చేయాలనీ, విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయలని,2016 నుండి మిగిలిపోయిన కార్మికులను ఆర్టిసన్ లుగా గుర్తించి తమ డిమాండ్లను పరిష్కరించాలని డివిజన్ ఆఫీసు ముందు సమ్మె చేపట్టి నిరసన తెలిపారు.ఆర్టిసన్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ నాయకులు, టి ఇ ఇ 1104 యూనియన్ నాయకులు ఆర్టిసన్ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయభద్ధమైనదని తమ సంపూర్ణ సహాయ, సహకారాలు  అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ కో కన్వీనర్ పరుమల రాజు, కన్వీనర్ రఫీ,కో చైర్మన్ క్రాంతి, రామకృష్ణ, కృష్ణ, సతీష్,శ్రీనివాసులు,రవి, నరేంద్ర, అనంత్ రెడ్డి, కుమార్, రాఘవేంద్ర, ఆర్టిసన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ పర్యటన



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 9 (జనంసాక్షి): రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేడు శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. మంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేస్తూ, అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, ముందుగా ఉదయం 11.30 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లాకు చేరుకుంటారు. అక్కడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో స్వయం సహాయక సంఘాల (ఎస్.హెచ్.జి) సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డుల స్క్రీనింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు మహబూబ్‌నగర్ నుండి బయలుదేరి, మధ్యాహ్నం 1.30 గంటలకు నాగర్‌కర్నూల్‌కు చేరుకుంటారు. ఇక్కడ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీసీబీ ప్రారంభోత్సవం నిర్వహించి, విద్యార్థులతో ముఖాముఖి సమావేశం జరుపుతారు.తదనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకున్న దామోదర్ రెడ్డి, తో కలిసి తెలకపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభిస్తారు. తదుపరి సాయంత్రం 3.00 గంటలకు మంత్రి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం ప్రారంభించి, సాయంత్రం 5.00 గంటలకు చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. మంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.

## పోగొట్టుకున్న మొబైల్ అందజేత



రాజోలి, ఏప్రిల్ 9 (జనంసాక్షి) : సెల్ ఫోన్ పోయినా..చోరీకి గురైనా ఆందోళన చెందవద్దని, సిఈఐఆర్ఎఫ్ ద్వారా తిరిగి పొందవచ్చని రాజోలి ఎస్ఐ గోకారి అన్నారు. ఈమేరకు మాన్‌దొడ్డి గ్రామానికి చెందిన రంగస్వామి గత రెండు నెలల క్రిందట పొలానికి వెళ్లే క్రమంలో మొబైల్ పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో గురువారం భాదితుడికి ఎస్ఐ మొబైల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్లను కొనరాదని, జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో దొరికిన మొబైల్ ఫోన్లను తీసుకోవడం చేయరాదని, వాటిని స్థానికంగా పోలీస్ స్టేషన్లో అప్పగించాలని ఎస్ఐ సూచించారు.

## ప్రారంభమైన  సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడలు



ఊర్కొండ ఏప్రిల్ 08, (జనం సాక్షి) సంసత్ ఖేల్ మహోత్సవ్ అతిపెద్ద క్రీడా వేదిక ఉర్కొండ మండల కేంద్రంలో  పార్లమెంట్ కోఆర్డినేటర్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు మహబూబ్నగర్ పార్లమెంటు పరిధిలో గురువారం ప్రారంభమై  ఏప్రిల్ 24 వరకు ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ ను నిర్వహిస్తున్నామని గ్రామీణ క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని సందర్భంగా తెలియజేశారు. ఏప్రిల్ 24వ వరకు వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, క్రికెట్ తదితర క్రీడలు జరుగుతాయని ఈ అవకాశాన్ని క్రీడాకారులు వినియోగించుకోవాలని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి, ఉరుకొండ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ పోలే రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ , మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ , మాజీ అధ్యక్షులు ఆంజనేయులు,బీజేవైఎం మండల అధ్యక్షులు పూర్ణదీప్ రెడ్డి ,గిరిజన మోర్చా అధ్యక్షులు కిరణ్ కుమార్ , కిసాన్  మోర్చా అధ్యక్షులు వెంకట్ రెడ్డి, పిఈటి జగన్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## బారాస మండల నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

వెల్దండ ఏప్రిల్ 09 ( జనంసాక్షి ) :
వెల్దండ మండల భారత రాష్ట్ర సమితి మండల పార్టీ నూతన కార్యవర్గాన్ని ఇటీవల ప్రకటించడం జరిగింది. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన పుట్ట రాంరెడ్డితో పాటు నూతన పార్టీ కార్యవర్గంలో ఎన్నికైన కానుగుల జోగయ్య, ముక్తాల శేఖర్, కొమ్ము నాగయ్య, మల్కేడి కొండల్ లను కొత్త మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం పార్టీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని, ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, నాయకులు వెంకటయ్య, పోలే అశోక్, నాగిళ్ల శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ షాప్ ప్రారంభించిన సర్పంచ్



వెల్దండ ఏప్రిల్ 09 ( జనంసాక్షి ) :
వెల్దండ మండల పరిధిలోని పలుగు తండా లో నూతనంగా నిర్మించిన రేషన్ షాప్‌ను సర్పంచ్ రమేష్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్ మరి ఉప సర్పంచ్ అనిత పంతు తో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు.ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించిన ఈ రేషన్ షాప్ ద్వారా ఇకపై లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాటల్లో కాదు పనుల్లో అభివృద్ధి చూపిస్తున్న నాయకుడు రమేష్ అని గ్రామస్తులు అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బక్య నాయక్ గారు, వార్డ్ సభ్యులు వెంకటయ్య, శాంతి అంజ్య, భీమా, సంతోష్ ,గమ్య, మాజీ వార్డ్ సభ్యులు లాలు, శంకర్, నాయక్ బీక్కు , గ్రామ పెద్దలు ధర్మ నాయక్, కిష్ట, జైపాల్, లచ్య, సేవ్య , యువకులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ కార్యదర్శికి ఘనంగా సన్మానం

వెల్దండ ఏప్రిల్ 09 ( జనంసాక్షి ) :
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన నూతన డిసిసి నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గంలో మండలానికి చెందిన బాణావత్ శంకర్ నాయక్ ను జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది. దీంతో గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు డిసిసి కార్యదర్శని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి డిసిసి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శంకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ నాయక్ , శ్రీను నాయక్, మున్నా నాయక్, వినోద్ నాయక్, సురేష్ నాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పెబ్బేర్‌లో గుప్పుమన గంజాయి..



## - చేదించిన పోలీసులు..

పెబ్బేరు ఏప్రిల్ 9 జనం సాక్షి

పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి గుప్పుమంది. గురువారం ముందస్తు సమాచారం మేరకు దాడులు నిర్వహించారు . ఎస్సై యుగంధర్ రెడ్డి కథనం మేరకు ఉదయం 10 గంటల సమయంలో బాలాజీ ధాబా సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయ్ అమ్మడానికి వస్తున్నట్టు సమాచారం రావడంతో అప్రమత్తం చేశారు. పెబ్బేరు తాసిల్దార్ సత్యనారాయణ రెడ్డి మరో ఇద్దరు ప్రభుత్వ అధికారులు పంచులను పిలిపించుకొని క్లూస్ టీం వారి సహాయంతో వెళ్లారు. ఉదయం పదకొండు గంటల సమయంలో ఇద్దరు మాకు ఉన్న ఆనవాళ్ల ప్రకారంగా ఇద్దరు అక్కడికి వచ్చారు. పోలీసులు పట్టుకొని విచారించగా బీహార్ కు చెందిన ప్రవీణ్ కుమార్, బబ్లు కుమార్ సింగ్ బాలాజీ రైస్ మిల్ లో పని చేయుచున్నారని చెప్పారు వారి వద్ద రెండు చిన్న ప్యాకెట్ల గంజాయి ఒక్కొక్క ప్యాకెట్స్ సుమారు నాలుగు గ్రాములు కలవి ఇద్దరి వద్ద నుండి నాలుగు ప్యాకెట్లు మొత్తం 16 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారిని విచారించారు .ధీరజ్ ఠాకూర్ ఇతను షేరుపల్లి దగ్గర ఉన్న సప్తగిరి రైస్ మిల్లులో హమాలి గా పనిచేయుచున్నాడు అతని వద్ద ప్యాకెట్ 200/- చొప్పున తీసుకొని అవసరం ఉన్న వారికి 400/- చొప్పున అమ్మి లాభాలు పొందుతున్నారు వీరిద్దరిని అదుపులోకి తీసుకొని అక్కడికి వెళ్లి దిరాజ్ ఠాకూర్ ని పట్టుకొని అతని వద్ద నుండి 12 ప్యాకెట్ల గంజాయి సుమారు 48 గ్రాములు స్వాధీనం చేసుకొన్నారు .అతనిని విచారించగ అతను గత 45 రోజుల క్రితం బీహార్ రానివర్ అనే వ్యక్తి దగ్గర 250 గ్రాములు తీసుకొచ్చి ప్రవీణ్ బబ్లు సింగ్ ద్వారా విక్రయించారు. మొత్తంగా 64 గ్రాముల గంజాయి మరియు 3 మొబైల్ ఫోన్స్ ని స్వాధీనం చేసుకొన్నారు గతంలో వీరి వద్ద నుండి మండల పరిధిలోని వైశాకాపూర్ గ్రామానికి చెందిన అజిత్ నాయుడు, రాకేష్ పెబ్బేరు కు చెందిన వెంకటేష్ , చింతకాయల శివ అనే నలుగురు వ్యక్తులు గంజాయ్ వాడుతున్నట్టు గుర్తించారు. తదుపరి ఆ నలుగురిని కూడా పట్టుకొని అరెస్టు చేశారు స్థానిక మేజిస్ట్రేట్ విచారించి ఆసుపత్రికి పంపించినట్లు ఎస్సై తెలిపారు.



## పేదింటి యువతి పెళ్లికి హెల్పింగ్ హాండ్స్ సహాయం

చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 09 : చేర్యాల పట్టణంలో నిరుపేద కుంబానికి చెందిన కీర్తిశేషులు చింతల సత్తయ్య వారి సతీమణి రాజమణికి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని కుట్టంబానికి చెందిన వీరు ఊహ తెలిసిన సమయం నుండి స్థానిక షాపులలో అన్నాచెల్లెళ్లు పనిచేస్తున్నారు. చాలి చాలని జీతంతో కుటుంబానికి ఆశగా ఉంటుంది సమయంలో అమ్మాయికి పెళ్లి సంబంధం వచ్చి నేడు 10వ తేదీన పెళ్లి ముహూర్తం ఖరారు చేశారు. అసలే పేద కుటుంబం పెళ్లికి చాలా అవసరాలు ఉండడంతో హెల్పింగ్ హ్యాండ్స్ సహాయం కోరగా హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టెలు,ఒక క్వింటాల్ బియ్యం, పదివేల రూపాయలతోపాటు కిరాణం సామాను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నీల శివకుమార్ గుప్తా, అయిత సంపత్ కుమార్ గుప్తా, తోడుపునూరు జగదీశ్వర్ గుప్తా, షేక్ అన్వర్, అయిత రాము గుప్తా అయిత లక్ష్మణ్ గుప్తా తోచిన సహాయం చేశారు.

## వీరన్నపేటలో పశువులకు గాలకుంటి వ్యాధి నివారణ ఉచిత టీకాల పంపిణీ



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 09 : వీరన్నపేట గ్రామంలో పశు వర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వులకు గాలకుంటి వ్యాధి నివారణ కోసం ఉచిత టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 175 పశువులకు ఉచిత టీకాలు వేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శైలజ శివశంకర్ మాట్లాడుతూ.. గ్రామంలో పశుసంవర్ధక రంగం రైతుల జీవనాధారంలో ముఖ్యమైనది,పశువులకు గాలకుంటి వంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం అని, ఈ టీకాల కార్యక్రమం ద్వారా పశువుల ఆరోగ్యం కాపాడడంతో పాటు,రైతులకు ఆర్థికంగా కూడా మేలు కలుగుతుంది. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశు వులను వ్యాధులనుండి దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ నితిన్,గ్రామ ఉప సర్పంచ్ కిరణ్ కుమార్, వార్డు సభ్యులు, విజయ డైరీ గ్రామ చైర్మన్ ఆరేళ్ల విద్యాసాగర్,డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## జినేక్స్ సీడ్ తో తక్కువ పెట్టుబడి అధిక లాభాలు



వెల్దండ ఏప్రిల్ 09 ( జనంసాక్షి ) : జినేక్స్ సీడ్ తో తక్కువ పెట్టుబడి పెట్టి అధిక లాభాలను అర్జించవచ్చని ఆ కంపెనీ ప్రతినిధి ఆర్ఎం కోటిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కంటోనిపల్లి గ్రామంలో రైతు గంగాపురం వెంకటేష్ వ్యవసాయ క్షేత్రంలో జినేక్స్ సీడ్స్ ఆధ్వర్యంలో మట్టి నమూనాలు సేకరించి భూ సారా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న హైబ్రిడ్ అల్ట్రా రకంలో ముఖ్య లక్షణాలు గాలి వానలు రోగాలను తెగులను తట్టుకొని అధిక దిగుబడి ఇస్తుందని అల్ట్రా యొక్క మొక్కజొన్న మంచి రంగు కలిగి ఉండి ఒక ఎకరం 40 నుండి 45 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ఎస్ రాములు,కంపెనీ డిస్ట్రిబ్యూటర్ ఆగ్రో రైస్ సేవా కేంద్రం హర్షవర్ధన్, డీలర్లు, పెద్ద ఎత్తున 300 మంది రైతులు చుట్టుపక్కల గ్రామాల పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



కౌడిపల్లి ఏప్రిల్ 09,(జనంసాక్షి) కౌడిపల్లి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, గురువారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, వారికి అందిస్తున్నటువంటి భోజనము, మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలని స్టోర్ రూమ్ ని తనిఖీ చేశారు. తరగతి గదులను, రిజిస్టర్లను, పరిశీలించి అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయ సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్లో ఉండి చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలనే తల్లిదండ్రులు హాస్టల్లో చేర్పిస్తారు. మీరు మంచి మనసుతో ఉపాధ్యాయులంతా సమన్వయంతో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి కలలను సహకారం చేయాలని అన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు దురుసుగా ప్రవర్తించొద్దు అన్నారు. లేనిపోని మాటలు అని కించపరిచే విధంగా వారి మనసును బాధ పెట్టొద్దు అన్నారు. ఆర్ సి ఓ రెగ్యులర్ గా విజిట్ చేయడం వల్ల ఇలాంటి సమస్యలు రావని విద్యార్థుల పట్ల శ్రద్ధచూపి వారికి భరోసా కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామాగౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిలుముల రాజీవ్ రెడ్డి, పోల నవీన్, బిసపురుషోత్తం, మంగల్ పర్తి సందీప్,తో పాటు కౌడిపల్లి బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అర్రైవ్, అలైవ్ కార్యక్రమాలతో రోడ్ సేఫ్టీపై విస్తృత అవగాహన



సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 09 (జనం సాక్షి) ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 18 వరకు నిర్వహించే అర్రైవ్, అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులతో కలిసి రోడ్ సేఫ్టీ వీక్‌పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రహదారి ప్రమాదాల్లో ప్రాణనష్టం జరగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పాండు, అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ... ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 13న గ్రామస్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటు చేయాలని, 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ, రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, పోలీస్ శాఖ, రవాణా శాఖ అధికారులు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.